

గుండెపోటుతో కౌన్సిలర్ ఆసిఫ్ అలీఖాన్ మృతి

ప్రజాశక్తి-రాయచోటి టౌన్

రాయచోటి మున్సిపాలిటీ 30వ వార్డు కౌన్సిలర్ ఆసిఫ్ అలీఖాన్ గురువారం గుండెపోటుతో మృతి చెందారు. విషయం తెలుసుకుని ఎమ్మెల్యే హుటాహుటిన ఆయన ఇంటికి చేరుకున్నారు. ఆసిఫ్ అలీఖాన్ భౌతికకాయాన్ని సందర్శించి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. ఆసిఫ్‌తో తనకున్న అనుబంధాన్ని ఆయన గుర్తుకు తెచ్చుకుని, మంచి ఆత్మీయుడిని కోల్పోయామంటూ కంట తడిపెట్టారు. వారి పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థించారు. ఆసిఫ్ అలీఖాన్ మృతి పార్టీకి తీరని లోటన్నారు. మున్సిపల్ చైర్మన్ ఫయాజ్ బాషా, స్టేట్ సివిల్ సప్లైస్ డైరెక్టర్ పోలు సుబ్బారెడ్డి, మండల బిసి నాయకుడు పల్లపు రమేష్, కౌన్సిలర్లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, మైనార్టీల నాయకులు అర్పిస్తున్నారు. ఆసిఫ్ మృతి బాధాకరమని టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి అన్నారు. ఆసిఫ్ భౌతికకాయాన్ని సందర్శించి నివాళులర్పించారు.



ఆసిఫ్ అలీఖాన్ (ఫైల్ ఫోటో)

కోడ్ ఉల్లంఘిస్తే కఠిన చర్యలు : కలెక్టర్

ప్రజాశక్తి-రాయచోటి

రాజకీయ పార్టీలు నిర్వహించే ప్రచార కార్యక్రమాలకు సంబంధించి ముందస్తు అనుమతి తప్పనిసరిగా పొందాల్సి ఉంటుందని కలెక్టర్ అభిషిక్త్ కిషోర్ రాజకీయ పార్టీల ప్రతినిధులకు తెలియజేశారు. గురువారం కలెక్టరేట్లోని మినీ విసి హాల్లో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ఎన్నికల సంఘం జారీ చేసిన మార్గదర్శకాల మేరకు జిల్లాలో రాజకీయ పార్టీల ప్రచార కార్యక్రమాలు, ర్యాలీలకు ముందస్తు అనుమతులు పొందాల్సి ఉంటుందన్నారు. ఎన్నికల సంఘం తదుపరి ఆదేశాలు జారీ చేసే వరకు డోర్ టు డోర్ ప్రచారాలకు కూడా ముందస్తుగా అనుమతులు పొందాలన్నారు. జిల్లా కేంద్రంలోని ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ ద్వారా 24/7 ప్రచారం ఎన్నికల కోడ్ ఉల్లంఘనలపై పర్యవేక్షణ చేస్తున్నామన్నారు. ఎన్‌ఫోర్స్‌మెంట్ కు సంబంధించి ఏవైనా ఫిర్యాదులు ఉంటే 18004257090 టోల్ ఫ్రీ నెంబరుకు ఎవరైనా కాల్ చేయవచ్చునని పేర్కొన్నారు. జిల్లా వ్యాప్తంగా మూడు ఇంటిగ్రేటెడ్, 12 చెక్‌పోస్టులలో పటిష్టంగా తనిఖీలు నిర్వహిస్తున్నామన్నారు. జిల్లాలో మోడల్ కోడ్ అమలును కట్టుదిట్టంగా అమలు చేస్తున్నామని జిల్లాలో అందిన ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్నట్లు చెప్పారు. ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిన వెంటనే 72 గంటల్లోగా తమ దృష్టికి వచ్చిన వాటన్నిటిని తొలగించామన్నారు. రాజకీయ పార్టీల కార్యాలయాల్లో స్థానిక చట్టాలు, అనుమతుల మేరకు ప్రస్తుతం ఉన్న రాజకీయ ప్రకటనల హోర్డింగులను కొనసాగిస్తామన్నారు. తాత్కాలిక ప్రాతిపదికన ఏర్పాటు చేసే పార్టీ కార్యాలయాల్లో రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఒక బ్యానర్, ఒక ఫ్లాగ్‌ను మాత్రమే అనుమతిస్తామని తెలిపారు. ఎన్నికల నియమావళిని అతిక్రమించి రాజకీయ ప్రచారాలలో పాల్గొన్న ఆరుగురు వాలంటీర్లు, ఇద్దరు కాంట్రాక్ట్ ఎంప్లాయిస్‌పై చర్యలు తీసుకున్నట్లు వివరించారు. జిల్లాలో ఎక్కడైనా ఎన్నికల నియమావళికి ఉల్లంఘనలు జరిగితే తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. జిల్లాలో ఫామ్ 7, 8లను పూర్తిగా పరిష్కరించామని కొత్త ఓటర్ నమోదు కొరకు ఫామ్ 6ను నామినేషన్ రోజు వరకు తీసుకుంటామన్నారు. హోమ్ ఓటింగ్ అంశంలో సెక్టార్ అధికారుల ద్వారా రిటర్నింగ్ అధికారులు త్వరలో సర్వే చేయడం జరుగుతుందని రాజకీయ పార్టీ ప్రతినిధులు అడిగిన ప్రశ్నకు సమాధానం ఇచ్చారు. అనంతరం వివిధ అంశాలలో రాజకీయ పార్టీ ప్రతినిధులు అడిగిన సందేహాలకు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సమాధానాలు ఇచ్చారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్‌ఖాన్, డిఆర్ఒ సత్యనారాయణరావు, నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారులు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కలెక్టర్ అభిషిక్త్ కిషోర్

ప్రచార ప్రకటనలకు అనుమతి తప్పనిసరి

థియేటర్లలో ఎన్నికల ప్రచార ప్రకటనలకు రాజకీయ పార్టీల నేతలు, థియేటర్ మేనేజ్‌మెంట్ వారు తప్పనిసరిగా అనుమతులు తీసుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ అభిషిక్త్ కిషోర్ ఒక ప్రకటనలో తెలిపారు. సాధారణ ఎన్నికల సందర్భంగా ఎన్నికల ప్రవర్తన నియమావళిని అనుసరించి ప్రసార మాధ్యమాల్లో ప్రసారమయ్యే రాజకీయ ప్రచార ప్రకటనలకు ముందస్తు అనుమతి తప్పనిసరని తెలిపారు. ఎంసిసి అమలులో ఉన్నంతవరకు రాజకీయ పార్టీల నేతలు, థియేటర్ మేనేజ్మెంట్ వారు కోడ్‌కు లోబడి ప్రవర్తించాలన్నారు. ఆర్‌డిఒలు, తహశీల్దార్లు వారి పరిధిలోని థియేటర్లను ఆకస్మిక తనిఖీలు చేసి నియమాలను ఏ థియేటర్ వారైనా ఉల్లంఘించినట్లయితే తగిన చర్యలు తీసుకోవాలన్నారు.

ఎంసిసిని పకడ్బందీగా అమలు చేయాలి

- జిల్లా ఎన్నికల అధికారి అభిషిక్త్ కిషోర్

ప్రజాశక్తి-రాయచోటి

ఎన్నికల కోడ్ అమలులో ఉందని ఈ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేందుకు ప్రతి ఒక్కరూ ఎంసిసి నిబంధనలు తప్పక పాటించాలని కలెక్టర్ అభిషిక్తి కిషోర్ అధికారులకు సూచించారు. గురువారం కలెక్టరేట్లోని మినీ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి కలెక్టర్ అభిషిక్త్ కిషోర్, తహశీల్దార్‌లు, ఎంపిడిఒలతో ఎంసిసి నిబంధనలపై విసి ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులో ఉన్న నేపథ్యంలో రాజకీయ పార్టీలు, వారి ప్రతినిధులు నిర్వహించే సభలు, సమావేశాలు, ర్యాలీలు, ఊరేగింపులు, ఇంటింటి ప్రచారం, కరపత్రాల పంపిణీ తదితర ప్రచార కార్యక్రమాలకు ముందస్తు అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. కుల, మత, ప్రాంతీయపరమైన విద్వేషాలు చేయడం, రెచ్చగొట్టేలా రాజకీయనేతలు ప్రవర్తించడం, మసీదులు, చర్చిలు, దేవాలయాలు, ఇతర ప్రార్థన స్థలాల్లో ఎన్నికల ప్రచారం చేయడం, వంటివి చేయకూడదన్నారు. అనుమతి లేకుండా బ్యానర్లు కట్టడం, లౌడ్ స్పీకర్లు ఏర్పాటు చేయడం, డబ్బులు పంపిణీ చేయడం, గోడలపై నినాదాలు రాయడం, పోస్టర్లు అతికించడం, వంటివి నిషిద్ధమన్నారు. జిల్లాలో ఎక్కడైనా ఎంసిసి వైలేషన్స్ జరిగినట్లు తమ దృష్టికి వస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. గ్రామ స్థాయిలో రాజకీయ పార్టీలకు సంబంధించి బ్యానర్లు పెక్సీలు కటౌట్స్ ఉంటే తొలగించాలన్నారు. ప్రభుత్వ, ప్రైవేటు స్థలాలలో హోర్డింగులు ఉండకూడదన్నారు. ప్రభుత్వ ఉద్యోగులు, అంగన్వాడీ, ఆశ వర్కర్లు ఆర్పీలు, వాలంటీర్లు రాజకీయ పార్టీ నాయకుల వెంట ర్యాలీలలో, ప్రచార కార్యక్రమాలలో పాల్గొనకుండా చూడాలని, ఎవ్వరైనా పాల్గొంటే వారిని వెంటనే సస్పెండ్ చేయాలన్నారు. జిల్లా వ్యాప్తంగా మోడల్ కోడ్ అమల్లో ఉన్నందున ఎలక్షన్ రిలేటెడ్ అంశాలన్నీ పక్కాగా పకడ్బందీగా అమలు చేయాలన్నారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్‌ఖాన్, డిఆర్ఒ సత్యనారాయణ, ఆర్ఒలు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కలెక్టర్ అభిషిక్త్ కిషోర్

బిసిల అభ్యున్నతే లక్ష్యం : 'మండిపల్లి'



సమావేశంలో మాట్లాడుతున్న రాంప్రసాద్‌రెడ్డి

ప్రజాశక్తి-సంబేపల్లె(రాయచోటి)

కూటమితోనే బిసిల అభ్యున్నతి సాధ్యమవుతుందని టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి రాంప్రసాద్‌రెడ్డి అన్నారు. గురువారం సంబేపల్లెలో జయహో బిసి ఆత్మీయ సమావేశం నిర్వహించారు. రాంప్రసాద్‌రెడ్డికి బిసి నాయకులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిడిపి బిసిల ప్రభుత్వమన్నారు. బిసిల సామాజిక, ఆర్థిక, రాజకీయ పరిస్థితులు మరింత మెరుగుపరిచేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. బిసిల రిజర్వేషన్ శాతాన్ని తగ్గించి వారి రాజకీయ ఎదుగుదలకు అడ్డం పడ్డ ప్రభుత్వం వైసిపి అని గుర్తుచేశారు. టిడిపి బిసిలకు, వారి రాజకీయ ఎదుగుదలకు ప్రత్యేక భూమిక పోసించిదన్నారు. బిసిల ఆత్మగౌరవాన్ని ఎక్కడా తగ్గనివ్వమని తెలిపారు. ఎప్పటికీ వారి వెంట నిలిచి అన్నివిధాలా వారి ఎదుగుదలకు కృషి చేస్తానన్నారు. సంబేపల్లె, చిన్న మండెం మండలాలలో వ్యవసాయంపైనే ఆధారపడి జీవనం సాగిస్తున్న బిసి కుటుంబాలు ఎక్కువగా నివసిస్తున్నాయని పేర్కొన్నారు. పార్టీ అధికారంలోకి రాగానే పెండింగ్‌లో ఉన్న శ్రీనివాస రిజర్వాయర్, ఝరికోన పనులు పూర్తి చేయించి ఇక్కడి వారందరికీ సాగు, తాగునీరు అందిస్తామన్నారు. టిడిపి అధికారంలోకి రాగానే మండల బిసిలకు సింహభాగాన్ని కేటాయిస్తామన్నారు. నాలుగు పర్యాయాలు గెలిచిన స్థానిక వైసిపి ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి సంబేపల్లె మండల బిసిలకు ఏమిచేశారో చెప్పాలన్నారు. తెలుగుదేశం అధికారంలోకి రాగానే ప్రత్యేక బిసి రక్షణ చట్టం అమలులోకి తీసుకవచ్చి వైసిపి బానిస సంకెళ్ల నుండి బిసిలకు విముక్తి కలిగిస్తానన్నారు. ఎవరితోనూ వ్యక్తిగత తనకు ఎటువంటి విభేదాలు లేవని అనునిత్యం కార్యకర్తలకు, అభిమానులకు అండగా ఉన్నానని ఎప్పుడూ ఉంటానని పార్టీ గెలుపుకోసం కట్టపడ్డ ప్రతి కార్యకర్తను గుండెల్లో పెట్టుంటానని పేర్కొన్నారు. సమావేశంలో కుప్పం పరిశీలకుడు గాజుల ఖాదర్ బాషా, మాజీ సర్పంచ్ మండల నాయకుల దుద్యాల రవీంద్రారెడ్డి, దుద్యాల విష్ణువర్ధన్‌రెడ్డి, నాగేశ్వర్ నాయుడు, ఒబిసి మోర్చా రేపన శివప్రసాద్, బిసి కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ మల్లూరు రెడ్డి వరప్రసాద్, గుట్టపల్లి ప్రభాకర్ నాయుడు, వేణుగోపాల్ నాయుడు, మాజీ సర్పంచ్ శశిధర్, రెడ్డి సహదేవ రెడ్డి, రామచంద్రనాయుడు, మోటకట్ల శివారెడ్డి, దేవపట్ల భయ్యా రెడ్డి, మండల తెలుగు యువత అధ్యక్షులు హరి యాదవ్, బిసిలు, టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

అద్వితీయ ప్రతిభామూర్తి 'పుట్టపర్తి'



నారాయణాచార్యులు చిత్రపటానికి నివాళులర్పిస్తున్న బ్రౌన్ గ్రంథాలయ సిబ్బంది

ప్రజాశక్తి - కడప అర్బన్

పద్నాలుగు భాషల్లో పాండిత్యం కలిగి కవిగా, విమర్శకుడుగా, ఉపన్యాసకుడుగా, అనువాదకుడుగా, నాటకకర్తగా వెలుగొంది నూటికి పైగా గ్రంథాలు రచించిన అద్వితీయ ప్రతిభామూర్తి 'సరస్వతీపుత్ర' డాక్టర్ పుట్టపర్తి నారాయణాచార్యులని సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం సంచాలకులు ఆచార్య టి.రామప్రసాదరెడ్డి పేర్కొన్నారు. యోగివేమన విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలోని సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రంలో గురువారం ఉదయం 'సరస్వతీపుత్ర' డాక్టర్ పుట్టపర్తి నారాయణాచార్యుల 111వ జయంతిని నిర్వహించారు. పుట్టపర్తి చిత్రపటానికి పూలమాల సమర్పించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా టి.రామప్రసాద రెడ్డి మాట్లాడుతూ ఆధునిక తెలుగు సాహిత్యంలో రాయలసీమ కీర్తిని నలుదిక్కులా వెదజల్లిన మహాకవి డాక్టర్ పుట్టపర్తి నారాయణాచార్యులని, 14వ ఏట రచించిన 'పెనుగొండలక్ష్మి' కావ్యం ఆయనకు విద్వాన్ పరీక్షలో పాఠ్యాంశం కావడం సాహిత్య చరిత్రలోనే ఒక అరుదైన, అద్భుతమైన సంఘటనని అన్నారు. ప్రొద్దుటూరులోని అగస్త్యేశ్వరుని కావ్యనాయకుని చేసుకుని రచించిన 'శివతాండవ' కావ్యం ఆయనకు ఎనలేని కీర్తిప్రతిష్ఠలను సంపాదించిపెట్టిందన్నారు. ఆయన పండరీ భాగవతాన్ని ద్విపదలో రాశారని, రామకథను జనప్రియ రామాయణం అనే గేయకావ్యంగా మలచారని, అభ్యుదయ దక్పథంతో సామాజిక ఇతివత్తంతో మేఘదూతమనే కావ్యాన్ని రాశారన్నారు. సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం సహాయ పరిశోధకులు డాక్టర్ భూతపురి గోపాలకష్ణ శాస్త్రి మాట్లాడుతూ పుట్టపర్తి గొప్ప ఉపన్యాసకులని, హాస్యంతో పాటు తనకున్న బహుభాషా పాటవాన్ని జోడించి చెప్పదలచుకున్న అంశాన్ని శ్రోతలకు ఆకట్టుకునేలా చెప్పేవారన్నారు.. మరో సహాయపరిశోధకులు డాక్టర్ చింతకుంట శివారెడ్డి మాట్లాడుతూ పుట్టపర్తి రాసిన జనప్రియ రామా యణానికి కేంద్రసాహిత్య అకాడమీ అవార్డు లభించిందన్నారు. నారాయణాచార్యులు సాహిత్య రచనలతోపాటు జానపదశ్కైలిలో గేయా లను కూడా రచించారన్నారు. కొత్తపల్లె రామాంజనేయులు మాట్లాడుతూ పుట్టపర్తి సంప్రదాయాన్ని గౌరవిస్తూనే ఆధునికతను ఆహ్వానించే దష్టి కలవారని, అలాంటి గొప్పకవి ఈ జిల్లావాడు కావడం గర్వకారణమన్నారు. కార్యక్రమంలో సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం జూనియర్ అసిస్టెంట్ ఆర్.వెంకట రమణ, పాఠకులు కుమారి శ్రీనిధి, అశోక్, గంగయ్య, మహేష్, రూప్‌రాజ్, నాగేంద్ర, అశోక్ కుమార్ పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న షాహిద్ మునీర్‌పాషా

టెక్నికల్ సింపోజియం విద్యార్థులకు ఉపయోగం

ప్రజాశక్తి-మదనపల్లి

అంగళ్లు సమీపంలోని మిట్స్ ఇంజినీరింగ్ కళాశాలలో కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ (సైబర్ సెక్యూరిటీ) విభాగం ఆధ్వర్యంలో జాతీయ స్థాయిలో టెక్నికల్ సింపోజియంను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బెంగుళూరుకు చెందిన జెపి మోర్గాన్ వైస్ ప్రెసిడెంట్ సయెద్ షాహిద్ మునీర్‌పాషా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశానికి ఉపయోగపడే పరిశోధనలు చేయాలని సూచించారు. కంప్యూటర్ , ఐటిలో దినదినాభివృద్ధి చెందుతుందని, విద్యార్థులకు ఉద్యోగవకాశాలు మెరుగ్గా ఉన్నాయన్నారు. సైబర్ సెక్యూరిటీలో మెరుగైన అవకాశాలు ఉన్నాయని తెలిపారు. మనం అందరం ముఖ్యంగా ఎదురుకుంటున్న సమస్య సైబర్ నేరగాళ్లు వేర్వేరు విధానాల్లో ప్రజల దగ్గర నుంచి డబ్బులు కాజేస్తున్నారని, దీనికి మనం ఎంత జాగ్రత్తగా ఉన్న సైబర్ నేరగాళ్లు వేర్వేరు విధానాల్లో మోసం చేస్తూనే ఉన్నారన్నారు. ఇది ఒక్క రోజులో పరిష్కారమయ్యే సమస్య కాదని పేర్కొన్నారు. విద్యార్థులు మరింత ఆలోచనలతో నూతన పరిశోధనలు చేయాలని సూచించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ రామనాథన్, విభాగాధిపతి డాక్టర్ గంగాదేవి పాల్గొన్నారు.

ప్రజలను మోసగిస్తున్న చంద్రబాబు : 'గడికోట'

ప్రజాశక్తి-రాయచోటి టౌన్

జిల్లా కేంద్రాన్ని రాయచోటి కాకుండా మద నపల్లిగా మారుస్తామంటూ చంద్రబాబు నాయుడు చెబుతున్న మాయమాటలు ప్రజలు నమ్మే పరిస్థితి లేదని రాయచోటి ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ ఎన్నికలలో ఓటమి తప్పదని తెలిసి ప్రజలను భయభ్రాంతులకు గురి చేసేలా మసిబూసి మారేడుకాయ చేసే మాటలతో తాము అధికా రంలోకి వస్తే జిల్లా కేంద్రం మార్పు ఉంటుందని చెప్పడం హాస్యాస్ప దమన్నారు. మదనపల్లె పర్యటనలో చంద్రబాబు నాయుడు ఇలాంటి వ్యాఖ్యలు చేయడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. జిల్లా కేంద్రం రాయ చోటిలో కలెక్టర్ బంగ్లా నిర్మాణపు పనులు శరవేగంగా జరుగుతు న్నాయన్నారు. విజయవాడలో అంబేద్కర్ విగ్రహ నిర్మాణాలను పూర్తి చేసిన కెసిపి సంస్థ ఇంటిగ్రేట్ కలెక్టర్ నిర్మాణానికి ఈ టెండర్ ను దక్కించుకుందన్నారు. చంద్రబాబు తాము అధికారంలోకి వస్తే మదనపల్లెను జిల్లా కేంద్రం చేస్తానని ప్రకటించి ప్రాంతాల మధ్య చిచ్చు పెట్టే ప్రయత్నం చేస్తున్నారన్నారు. మీ ప్రవర్తన మా జిల్లా వాసుల మధ్యన ఐకమత్యంను దెబ్బతీస్తుందన్నారు. ఓట్ల కోసం ప్రాంతాల మధ్య రెచ్చగొట్టే ప్రసంగాలు చేయడం చంద్రబాబు మానాలన్నారు. ప్రజలకు సేవచేసి ప్రజా ఆశీస్సులు పొందుతున్న పెద్దిరెడ్డి ని టార్గెట్ చేయడం సబబు కాదన్నారు. మీ అధికారంలో 14 సంవత్సరాలు ముఖ్యమంత్రి గా పనిచేసి సొంత జిల్లాకుగాని, రాష్ట్రానికి గాని చేసినది చెప్పుకోవడానికి ఒక్కటి అంటే ఒకటి కూడా లేకపోవడం నీ రాజకీయ దుర్బుద్ధికి నిదర్శనమన్నారు. వైసిపి ప్రభుత్వంలో మదనపల్లె- తిరుపతి రహదారిని నాలుగు వరుసల రహదారి విస్తరణ పనులు ముమ్మరంగా జరుగుచున్నాయన్నారు. జిల్లా కేంద్రంలో పెరుగుచున్న జనాభాకు తగ్గట్లుగా, పక్కా ప్రణాళికలతో యాభై ఏళ్లకు సరిపోయే త్రాగునీటి వన రుల పనులు కూడా జరుగుచున్నాయన్నారు. జిల్లా కేంద్రమైన రాయ చోటిలో ప్రభుత్వ కార్యాలయాలకు శాశ్వత ప్రాతి పదికన భవన నిర్మా ణాల పనులు ముమ్మరంగా సాగుతున్నాయన్నారు. రాయచోటి జిల్లా కేంద్రాన్ని మారుస్తామని చంద్రబాబు ప్రకటిస్తుంటే ఈ ప్రాంతానికి చెందిన టిడిపి నాయకులు నోరుమెదపక పోవడం ఏమిటని పశ్నించారు.

చంద్రబాబు మాట నిలబెట్టుకోవాలి : బిఎస్‌పి

ప్రజాశక్తి-మదనపల్లి

మదనపల్లెను జిల్లా కేంద్రం చేస్తానని హామీ ఇచ్చిన మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మాట నిలబెట్టుకోవాలని బిఎస్‌పి రాష్ట్ర ఉపాధ్యక్షులు బందెల గౌతం కుమార్ అన్నారు. గురువారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ చంద్రబాబునాయుడు మదనపల్లిని జిల్లాగా ప్రకటిస్తామని చెప్పడాన్ని స్వాగతిస్తున్నామని తెలిపారు. అలాగని గతంలో ఆయన మూడుసార్లు ముఖ్యమంత్రిగా పనిచేసినప్పటికీ రాయలసీమను, మదనపల్లిని ఎలాంటి అభివృద్ధి చేయలేదన్నారు. అదే తరహాలో మదనపల్లి జిల్లా చేస్తామని మోసం చేస్తే మాత్రం తీవ్రమైన పరిణామాలు ఎదుర్కొంటారని హెచ్చరించారు. తమ రాజకీయ అవసరాల కోసం 2014లో బిజెపితో పొత్తు పెట్టుకుని ఆంధ్రప్రదేశ్‌ను ఎలాంటి అభివృద్ధి చేయలేదని తెలిపారు. వైసిపి, టిడిపిలు ఒకరికొకరు సహాయ సహకారాలు పరస్పర ఒప్పందాలు చేసుకుంటున్నాయని దీనికి నిదర్శనమే రాజంపేట బిజెపి ఎంపీ అభ్యర్థిగా కిరణ్ కుమార్‌రెడ్డిని ప్రకటించి మిథున్‌రెడ్డికి గెలుపు నివ్వాలని, కుప్పంలో చంద్రబాబుకు పుంగనూరులో పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి, పీలేరు నల్లారి కిషోర్ కుమార్‌రెడ్డికి, తంబళ్లపల్లి ద్వారకనాథ్‌రెడ్డికి అని వీరు ఒకరినొకరు భాగాలు చేసుకుని పంచుకున్నారని పేర్కొన్నారు. వీళ్ళ పరస్పర ఒప్పందాలు ప్రజలు గమనిస్తున్నారని తెలియజేశారు. మిథున్‌రెడ్డి నాగుపాము అయితే బిజెపి కిరణ్ కుమార్‌రెడ్డి కొండచిలువని తెలిపారు. పాము వచ్చి కాటేసిపోతాది కానీ బిజెపి కిరణ్ కుమార్ రెడ్డి వస్తే ఇక్కడ ఉన్నటువంటి వ్యవస్థలను రాజ్యాంగాన్ని అన్నిటిని సర్వం మింగేస్తాదని తెలిపారు. బిజెపి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎట్టి పరిస్థితులను రాజంపేట పార్లమెంట్ ఎన్నికలలో బిజెపికి ఓటు వేయొద్దని పిలుపునిచ్చారు. అలాగని మదనపల్లిని జిల్లా చేయకుండా మోసం చేసిన మిథున్‌రెడ్డికి ఓటు వేయమని కాదని వైసిపి అయినా బిజెపి, టిడిపి, జనసేన అయినా రెండు ఒకటేనని తెలియజేశారు. ఎన్నికల్లో బిఎస్‌పి అభ్యర్థులను గెలిపించాలని పిలుపునిచ్చారు.



ఉత్సాహంగా క్రీడల్లో పాల్గొంటున్న విద్యార్థులు

ఫార్మసీ కళాశాలలో స్పోర్ట్స్ మీట్

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

బోయినపల్లెలోని అన్నమాచార్య ఫార్మసీ కళాశాలలో గురువారం కళాశాల స్పోర్ట్స్ ఇన్‌ఛార్జి మధు ఆధ్వర్యంలో 2024 స్పోర్ట్స్ మీట్‌ను అట్టహాసంగా ప్రారంభించారు. యువతీ, యువకులకు వేర్వేరుగా పోటీలు నిర్వహించారు. క్రికెట్, వాలీబాల్, షటిల్, త్రో బాల్, టెన్నికాయిట్, చదరంగం, క్యారమ్స్, లాంగ్ జంప్, హై జంప్, డిస్కత్రో, జావలిన్ త్రో, షాట్‌పుట్, పరుగు పందెలు వంటి మొదలగు ఆటలు నిర్వహించారు. ఈ స్పోర్ట్స్ మీట్ వారం రోజులపాటు జరగనున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ డి.స్వర్ణలత తెలిపారు. విద్యార్థులు క్రీడా పోటీలలో ఉత్సాహంగా పాల్గొంటున్నారని, క్రీడల వలన మానసిక, శారీరక ఆరోగ్యం లభిస్తుందని అన్నారు. కళాశాల కార్యదర్శి చొప్పా గంగి రెడ్డి, కోశాధికారి అభిషేక్‌రెడ్డి, వైస్ చైర్మన్ ఎల్లారెడ్డి, చైర్మన్ రామచంద్రారెడ్డిలు క్రీడల్లో పాల్గొంటున్న విద్యార్థులను అభినందించారు.

మేధస్సు రక్షణకు అయోడిన్ ఉప్పు వాడాలి

ప్రజాశక్తి-పీలేరు

మనిషి ఆరోగ్యానికి, శక్తికి ఉపయోగపడే అయోడైజ్డ్ ఉప్పును వినియోగిస్తూ ఆరోగ్యకర జీవనం సాగించాలని తలుపుల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రధాన వైద్యాధికారి డాక్టర్ రమేష్‌రెడ్డి పేర్కొన్నారు. రమేష్‌రెడ్డి వారి తమ సిబ్బందితో కలిసి 'అయోడిన్ ఉప్పు-వశ్యకత' అనే అంశంపై గ్రామ ప్రజలు, గర్భిణులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ మేలైన శారీరక, మానసిక ఆరోగ్యం, సరైన పెరుగుదల, చురుకుదనం, ఉత్సాహం మంచి జ్ఞాపకశక్తికి ప్రతి ఒక్కరూ అయోడైజ్డ్ ఉప్పునే వాడాలని తెలిపారు. సాధారణ నాసిరకం ఉప్పును వాడటం వల్ల గర్భస్రావాలు, మృత శిశువుల జననం, గొంతువాపు, చెవుడు, మూగతనం, బుద్ధి మాంద్యం, మొదలగు నష్టాలు ఉంటాయని చెప్పారు. కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ కొండయ్య, పర్యవేక్షకులు కుసుమ, ఎఎన్ఎం ఫామున్నిసా, వెంకట రత్నం, సిహెచ్ఒ లావణ్య, డిఇఒ నాగసుధ, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న డాక్టర్ రమేష్‌రెడ్డి

సెలవు రోజుల్లోనూ ఇంటిపన్ను చెల్లించొచ్చు

ప్రజాశక్తి-రాయచోటి టౌన్

ప్రభుత్వ సెలవు రోజుల్లోనూ ప్రజల సౌకర్యార్థం మున్సిపల్ కార్యాలయంలో ఇంటిపన్నుల వసూలు కేంద్రం అందుబాటులో ఉంటుందని మున్సిపల్ కమిషనర్ వాసుబాబు అన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ నేడు గుడ్ ఫ్రైడే సెలవు దినం అయినప్పటికీ ఆర్థిక సంవత్సరం ముగింపు, ప్రజల సౌకర్యార్థం మున్సిపల్ కార్యాలయంలో ఇంటి పన్నుల వసూలు కేంద్రం అందుబాటులో ఉంటుందన్నారు. అన్ని వార్డు సచివాలయములలో కూడా ఇంటి, నీటి, ఖాళీ జాగా పన్నులు చెల్లించి రసీదు పొందవచ్చని పేర్కొన్నారు. దీర్ఘ కాలంగా అధిక మొత్తంలో బకాయిలు ఉన్న ఇంటి యజమానులు ఒకేసారి మొత్తం చెల్లించి వడ్డీ మినహాయింపు పొందవచ్చని తెలిపారు. ఈ అవకాశం కేవలం 3 రోజులేనని కావున పుర ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సకాలం లో పన్నులు చెల్లించి పట్టణ అభివృద్ధికి సహకరించాలని కోరారు.

చంద్రబాబు నాయుడు సభకు ప్రజల నుండి విశేష స్పందన...

రాష్ట్రానికి ఇక అన్నీ మంచి రోజులే

- టిడిపి రాజంపేట పార్లమెంట్ అధికార ప్రతినిధి వెంకటేష్

ప్రజాశక్తి-మదనపల్లి

రానున్న రోజుల్లో రాష్ట్రానికి ఇక అన్నీ మంచి రోజులే వస్తాయని టిడిపి రాజంపేట పార్లమెంట్ అధికార ప్రతినిధి ఆర్‌జె.వెంకటేష్ అన్నారు. గురువారం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మదనపల్లెలో చంద్రబాబు సభకు ఎన్నడూ లేనంత జన ప్రభంజనం కనిపించిందని, ప్రభుత్వంపై కసి, కోపం ఇక్కడ కనిపిస్తోందన్నారు. చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి అయితేనే రాష్ట్రానికి మంచి రోజులు వస్తాయని తెలిపారు. సిఎం జగన్మోహన్‌రెడ్డి పాలన వైఫల్యాలు ఎండగట్టి, ఎన్‌డిఎ ప్రభుత్వానికి మద్దతు ఇవ్వాలన్నారు. మదనపల్లె జిల్లాపై స్పష్టమైన హామీని చంద్రబాబు ఇస్తూ టిడిపి ప్రభుత్వం వచ్చిన వెంటానే మదనపల్లె కేంద్రంగా జిల్లా ఏర్పాటు చేస్తామని ప్రకటించారని పేర్కొన్నారు. ఇది ప్రజలు అందరూ హర్షించదగిన విషయమన్నారు. మైనార్టీల హక్కులకు ఎలాంటి భంగం వాటిల్లకుండా వారికి సంక్షేమానికి పెద్దపీట వేశారని తెలిపారు. మరోవైపు ఎన్నికల అధికారులు పక్షపాత ధోరణితో మంగళగిరి నియోజకవర్గంలో నారా లోకేష్ వాహనాలు తనిఖీ చేయడాన్ని తప్పుపట్టారు. రామకృష్ణారెడ్డి వాహనాలు స్వేచ్ఛగా తిరిగేందుకు అనుమతి ఇవ్వడం పక్షపాత ధోరణి అని పేర్కొన్నారు. ఇంకో వైపు చంద్రగిరి నియోజకవర్గంలో పెద్ద ఎత్తున తాయిలాలు పట్టుబడితే ఎన్నికల సామగ్రిగా పేర్కొనడం ఎన్నికల అధికారుల ఏకపక్షంగా పని చేస్తున్నారడానికి నిదర్శనమని పేర్కొన్నారు. సమావేశంలో నాయకులు నవీన్ బాష, రాజన్న, రెడ్డెప్ప, రామమూర్తి, చలపతి రావు, ఆనంద, నరసింహారెడ్డి పాల్గొన్నారు.



మాట్లాడుతున్న వెంకటేష్

లింగ నిర్ధారణ పరీక్షలు చట్టరీత్యా నేరం : ఆర్‌డిఒ

ప్రజాశక్తి-రాయచోటి : పిసిపిఎన్‌డిటి చట్టాన్ని సమర్థవంతంగా అమలు చేద్దామని రెవెన్యూ డివిజన్ అధికారి రంగస్వామి అన్నారు. గురువారం తన కార్యాలయంలో పిసిపి ఎన్‌డిటి నోడల్ ఆఫీసర్ డాక్టర్ ఉషశ్రీ, అడ్వైజరీ కమిటీ పిసిపిఎన్‌డిటి (గర్భస్త పిండ లింగ నిర్ధారణ చట్టం) కమిటీ సభ్యులుతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రంగస్వామి మాట్లాడుతూ రాయచోటి, పీలేరు పట్టణాలలోని ఆసుపత్రులు స్కానింగ్ సెంటర్స్‌లను ఆక్కస్మిక తనిఖీలు చేసే సమయంలో స్కాన్ సెంటర్స్ తప్పిదాలను గుర్తించాలన్నారు. పిసిపిఎండిటి చట్టం యొక్క రూల్స్ పాటించేలాగ ఆ సెంటర్స్‌కు నోటీసులు ఇవ్వాలన్నారు. నోటీసులకు స్పందించని, లోపాలను సరిదిద్దుకోనని స్కాన్ సెంటర్స్‌ను గుర్తించి వాటిని సీజ్ చేయాలని ఆదేశించారు. స్కానింగ్ సెంటర్స్ కలిగిన హాస్పిటల్స్ తప్పనిసరిగా గర్భస్రావం మందులు, సంతానోత్పత్తికి, సహాయపడు మందులకు ప్రత్యేకంగా రిజిస్టరు నిర్వహించాలని తెలిపారు. ఎవరైనా హాస్పటల్ యాజమాన్యం లింగ నిర్ధారణ చేసినట్లు తెలిస్తే మూడేళ్ల జైలుశిక్ష, రూ.పది వేలు జరిమానా ఉంటుందని హెచ్చరించారు.

రాజంపేట అభివృద్ధి టిడిపితోనే సాధ్యం

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్ : రాజంపేట నియోజకవర్గ అభివృద్ధి టిడిపితోనే సాధ్యమవుతుందని స్థానిక టిడిపి నాయకులు పేర్కొన్నారు. మండల కేంద్రంలోని మన్నూరులోని గంగమ్మ తల్లి ఆలయం వద్ద రాజంపేట టిడిపి అభ్యర్థిగా బత్యాల చంగల్‌రాయుడు పేరును ప్రకటించాలని అనుము లగుండం మనోహర్ ఆధ్వర్యంలో చంద్రబాబుకు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో పార్లమెంట్ అధికార ప్రతినిధి అద్దెపల్లి ప్రతాప్‌రాజు, టిడిపి నాయకులు నూకల రమేష్‌బాబు, లింగాల శ్రీనివాసులు, బిసి రాష్ట్ర నాయకులు ఇడి మడకల కుమార్, నారా మణి, సుబ్బరాయుడు, నాగరాజు, మిరియాల చెంగమ్మ, రవి, గణేష్, అనమలగుండం లక్ష్మయ్య, సుధాకర్, రాజశేఖర్ పాల్గొన్నారు.

రంజాన్ వేళలు



ఇఫ్తార్ శుక్రవారం (సా)	షహారీ శనివారం (ఉ)
6.30	4.58



తాటి ముంజలను విక్రయిస్తున్న వ్యాపారులు

తాటి ముంజలకు పెరిగిన గిరాకీ

ప్రజాశక్తి-గాలివీడు

వేసవిలో మన ఆరోగ్యాన్ని కాపాడడానికి ప్రకృతి ప్రసాదించిన వాటిల్లో తాటిముంజలు ప్రత్యేకమైనవి. వీటిని పిల్లలు, పెద్దలు వయసుతో సంబంధం లేకుండా అందరూ అమితంగా ఇష్టపడతారు. ఇవి కల్తీలేనివి, స్వచ్ఛమైనవి. మండుటెండల నుంచి మంచి ఉపశమనం తాటిముంజలు. వేసవి సెలవలకు పల్లెటూర్లకు వెళ్లేవారు తాటిముంజలని ఖచ్చితంగా లాగిస్తారు. ఇప్పుడు పట్టణాల్లో కూడా ఇవి విరివిగా దొరుకుతున్నాయి. ఈ తాటి ముంజలు శరీరంలోని చక్కెర, ఖనిజాల ప్రమాణాలను సమతుల్యం చేస్తాయి. మండలంలో తాటి ముంజల విక్రయాలు పెరిగాయి. చుట్టు ప్రక్కల గ్రామాల నుంచి చాలా మంది తాటిముంజలను తీసుకొనివచ్చి బస్టాండ్ ఆవరణలో విక్రయిస్తున్నారు. డజను తాటిముంజలు రూ.70 నుంచి రూ.100 వరకు విక్రయిస్తున్నారు. వేసవి నుంచి ఉపశమనం పొందేందుకు ప్రజలు తాటిముంజలను కొనేందుకు ఆసక్తి చూపిస్తున్నారు. స్థానిక గోరాన్‌చెరువుకు చెందిన హుస్సేన్ వంద చెట్ల వరకు పెంచుకొని వాటి ద్వారా వచ్చే తాటి ముంజలను తీసుకొని విక్రయిస్తూ జీవనం సాగిస్తున్నాడు. తాటి ముంజలతో అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయని వైద్యులు కూడా సూచిస్తుండటంతో తాటిముంజలకు మంచి గిరాకీ ఏర్పడింది.

ఘనంగా కోదండ రాముడి కల్యాణోత్సవం

ప్రజాశక్తి-చిన్నమండెం

మండలం దేవగుడిపల్లె గ్రామం కురవపల్లెలో గురువారం నూతనంగా నిర్మించిన శ్రీ కోదండ రామాలయంలో కోదండరాముడి కల్యాణోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గ్రామ ప్రజలు ఆహ్వానం మేరకు టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సుగవాసి ప్రసాద్ బాబు పాల్గొని అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఆలయకమిటీ సభ్యులు, గ్రామ ప్రజలు ప్రసాద్‌బాబును దుశ్శాలువాతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మల్లికార్జున్, వెంకటరమణ, నారాయణ, రాంబాబు, శంకర, ఆంజనేయులు, అశోక్, ఆంజనేయులు, కిరణ్, వెంకటరమణ, వెంకటపతి, పెద్దయ్య, ప్రవీణ్, పెద్దయ్య, ప్రమోద్,సురేష్ పాల్గొన్నారు.

బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా నరసింహారావు

ప్రజాశక్తి-రైల్వేకోడూరు



రైల్వేకోడూరు బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా సింగమల నరసింహారావు ఎన్నికైనట్లు ఎన్నికల అధికారిగా వ్యవహరించిన న్యాయవాది ఎస్.మధుసూదన్‌రావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎపి బార్ కౌన్సిల్ ఇచ్చిన నియమ నిబంధనల మేరకు జరిగిన రైల్వేకోడూరు న్యాయ వాదుల సంఘం అధ్యక్ష ఎన్నికల్లో రెండు నామినేషన్లు రాగా అందులో సింగమల నరసింహారావు అధ్యక్షులుగా ఎన్నిక య్యారని, జనరల్ సెక్రటరీగా తోట చంద్రమోహన్, జాయింట్ సెక్రటరీలుగా గజవలి వర్మ, పుల్లెల రమేష్ బాబు ఎన్నికయ్యారని ఆయన తెలిపారు.

విద్యుత్‌ను ఆదా చేయాలి

ప్రజాశక్తి-కలికిరి

విద్యుత్తును ఆదా చేయడం ప్రతి ఒక్కరి బాధ్యత అని మహాత్మ జ్యోతిరావుపూలే గురుకుల పాఠశాల ప్రధానోపాధ్యాయులు సోమశేఖర్ పేర్కొన్నారు. వై. సోమశేఖర్ అధ్యక్షతన ఎంజెపి ఎపిబిసి డబ్ల్యు ఆర్ఇఐ సొసైటీ ఆదేశాల ప్రకారం ఎనర్జీ కన్సర్వేషన్ సంబంధించి విద్యార్థులు తల్లిదండ్రులకు సమావేశాన్ని నిర్వహించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాలిటెక్నిక్ కళాశాల ఆచార్యులు డాక్టర్ యం. శివరామకృష్ణ పాల్గొని విచ్చేసి ఎనర్జీ కన్సర్వేషన్‌కు సంబంధించి సూచనలు, సలహాలు అందించారు. పాఠశాల స్థాయిలో ఎనర్జీ కన్సర్వేషన్ పైన వ్యాసరచన, వక్తృత్వ, చిత్రలేఖనం పోటీలలో ప్రథమ, ద్వితీయ స్థాయిలో గెలుపొం దిన విద్యార్థులకు బహుమతులు అందించారు. కార్యక్రమములో సైన్స్ ఉపాధ్యాయులు సి.స్వర్ణకుమారి, యస్.కవిత, పి.దిల్షాద్ పాల్గొన్నారు.

న్యాయవాదుల సంక్షేమానికి కృషి

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు/ప్రొద్దుటూరు పుట్టపర్తి సర్కిల్

న్యాయవాదుల సంక్షేమానికి కృషి చేస్తానని నూతన న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు సి.సుదర్శన్‌రెడ్డి పేర్కొన్నారు. న్యాయవాదుల సంఘం నూతన కార్యవర్గం గురువారం నిర్వహించారు. ప్రస్తుత అధ్యక్షుడు అబిద్‌హుశేన్ ఆధ్వర్యంలో నూతన కార్యవర్గ ఎన్నిక ఏకగ్రీవమైంది. అధ్యక్షులుగా సుదర్శన్‌రెడ్డి, ఉపాధ్యక్షులుగా లక్ష్మీప్రసన్న, కార్యదర్శిగా గుర్రప్ప (ఖాశీం), కోశాధికారిగా చంద్రశేఖర్‌రెడ్డి, సంయుక్త కార్యదర్శిగా రమేష్‌బాబు, మహిళా కార్యదర్శిగా షెహెనాజ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నూతన కార్యవర్గం కాల పరిమితి ఒక సంవత్సరం పాటు ఉంటుంది. కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు దాదాపీర్, సుధాకర్‌రెడ్డి, జిలానిబాషా, కొండారెడ్డి, మహిళా న్యాయవాదులు. జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

మైదుకూరు బార్ అసోసియేషన్ కార్యవర్గం ఎన్నిక

ప్రజాశక్తి - మైదుకూరు

మైదుకూరు అడ్వకేట్స్ బార్ అసోసియేషన్‌లో గురువారం ఏకగ్రీవంగా కొత్త కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. మైదుకూరు బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా జి.బాలవెంకటయ్య, జనరల్ సెక్రటరీగా కొట్టె జయరాం, జాయింట్ సెక్రటరీగా సోమేసుల యస్వంత్ రాయల్, మహిళా జాయింట్ సెక్రటరీగా సోమేసుల సుచిత్ర ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన బార్ అసోసియేషన్ కార్యవర్గానికి న్యాయవాదులు శుభాకాంక్షలు తెలిపారు.

ప్రకృతి వ్యవసాయంపై శిక్షణ

ప్రజాశక్తి - మైదుకూరు : వనిపెంట కెవికె వ్యవసాయ నిపుణుల ఆధ్వర్యంలో రైతులకు ప్రకృతి వ్యవసాయంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఘన జీవామృతం తయారీపై శిక్షణనిచ్చారు. ఆదిరెడ్డిపల్లె గ్రామంలో ప్రకృతి వ్యవసాయం చేస్తున్న రైతులతో సమావేశం నిర్వహించారు. అనంతరాజుపేట ఉద్యాన కళాశాల విద్యార్థినులు ఘన జీవామృతం తయారీ, ప్రయోజనాలను సీనియర్ శాస్త్ర వేత్త, అధిపతి డాక్టర్ ఎం.బాలక్రిష్ణ వివరించారు. మండల ప్రకృతి వ్యవసాయ ఇన్‌ఛార్జి ఆదినారాయణ, మార్కెటింగ్, సర్టిఫికేషన్ ఆఫీసర్ శ్రీనాథ్‌రెడ్డి, కెవికె అధికారి డాక్టర్ ఫిరోజ్ అవగాహన కల్పించారు. సిబ్బంది పాల్గొన్నారు.

ఉద్యోగాలకు విద్యార్థుల ఎంపిక

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్) : స్థానిక లేపాక్షి డిగ్రీ కళాశాల మూడవ సంవత్సరం బిఎస్సి కంప్యూటర్ సైన్స్ చదువుతున్న విద్యార్థినులు సౌభాగ్య, వెంకట వైష్ణవి కేజే సిస్టమ్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ నిర్వహించిన జాబ్‌మేళాలో ఉద్యోగాలు పొందారు. విశేష ప్రతిభ కనబరిచి బిజినెస్ అనాలసిస్ట్ సాఫ్ట్వేర్ ఉద్యోగాలకు ఎంపికయ్యారని, వారికి వార్షిక వేతనం రూ.4 లక్షలు ఇవ్వనున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ రామచంద్రారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్, కరస్పాండెంట్ రాఘవరెడ్డి, కళాశాల అధ్యాపకులు అభినందించారు.

ఖైదీలు సత్ప్రవర్తనతో మెలగాలి

జమ్మలమడుగు రూరల్ : ఖైదీలు సత్ప్రవర్తనతో మెల గాలని జమ్మలమడుగు జూనియర్ సివిల్ కోర్ట్ జడ్జి భార్గవి కోరారు. సబ్ జైల్‌లో ఖైదీలకు న్యాయవిజ్ఞాన సదస్సును నిర్వహించారు. స్థానిక సబ్ జైలును జడ్జి సందర్శించారు. సబ్ జైల్ సూపరింటెండెంట్, న్యాయవాది పాలాజి రవి, బివి సుబ్బారావు, జైల్, కోర్ట్ సిబ్బంది పాల్గొన్నారు.

మామిడిలో ఫ్రూట్ కవర్‌తో అధిక లాభాలు

ప్రజాశక్తి-కలికిరి



ఫ్రూట్ కవర్లపై రైతులకు అవగాహన కల్పిస్తున్న కెవికె శాస్త్రవేత్తలు

మామిడిలో పండు ఈగ నివారణలో ఫ్రూట్ కవర్ల ప్రాముఖ్యత గురించి రైతులు పూర్తి అవగాహన కలిగి ఉండి, వాటిని ఉపయోగిస్తే నాణ్యమైన పంటతో పాటు అధిక దిగుబడి వస్తుందని కలికిరి కెవికె సమన్వయకర్త డాక్టర్ జి.ఎస్.పాండు రంగ, డాక్టర్ వై.పీరుసాహెబ్ పేర్కొన్నారు. మామిడిపళ్ళ నాణ్యంగా ఉండాలంటే ఫ్రూట్ కవర్లను ఎలా ఉపయోగించాలో రైతులకు తగు సూచనలు, సలహాలు ఇచ్చారు. మామిడి పండ్లు తినేటప్పుడు పండ్లల్లో నుంచి సన్నని బియ్యపు గింజల లాంటి పురుగులు గమనిస్తుంటామని, దీనినే పండు ఈగ అని, దీనిని మొదటి దశలో గుర్తించడం కష్టం అవుతుందని అన్నారు. కాయ పైన తోలు భాగం చూస్తే బాగా వుండి, లోపలి భాగం పరిశీలించినప్పుడు ఈ పురుగులు గమనించ వచ్చునని, మామిడి తోటలోని మామిడికాయలను వివిధ పురుగులు, తెగుళ్లు ఆశించడం వలన నాణ్యత లేక రైతుకు సరైన మార్కెట్ ధర లభించడం లేదని చెప్పారు. జిల్లాలో మామిడికాయలను ముఖ్యంగా పండు ఈగ, తామర పురు గులు, మసి మంగు తెగులు ఆశిస్తున్నాయని తెలిపారు. రైతులకు పురు గులు, తెగుళ్లను మొదటి దశలో గుర్తించడం కష్ట తరమవుతుందని దాని వలన లక్షణాలు గుర్తించే సమయానికి నష్టం జరిగిపోయి నివారణ కష్టతరమవుతుందని అన్నారు. మామిడి రైతులు ఈ పురుగులు, తెగుళ్ళు నుంచి నివారణకు గాను మార్కెట్‌లో బాగా ధర ఉన్న బెనిషా, మల్లికా లాంటి కాయలకు కోడిగుడ్డు సైజులో ఉన్నప్పుడు ఫ్రూట్ కవర్స్ తొడుగాలన్నారు. 15 నుంచి 20 అడుగుల ఎత్తులో ఉన్న కాయలకు ఫ్రూట్ కవర్స్ తొడగాలని, చెట్టుకు దగ్గర నిచ్చెన వేసుకుని వీలైనంతవరకు మన చేతికి అందిన కాయలకు ఫ్రూట్ కవర్స్ తొడిగి, కాయల మీద దాదాపు 90 రోజుల వరకు ఉంచాలని రైతులకు సూచించారు. ఫ్రూట్ కవర్స్ వలన పండు ఈగ, కాయ తొలుచు పురుగు, మసి తెగులు ఆశించదని చెప్పారు. కోతకు 15 నుంచి 20 రోజుల ముందు ఫ్రూట్ కవర్ తొలగించడం వలన కాయలో ఉండే చక్కెర స్థాయిని కొంత మెరుగుపరుచుకోవచ్చని అన్నారు. కాయ మంచి రంగు నాణ్యత కలిగి నిల్వ, రవాణాలో పాడవకుండా అంతర్జాతీయ మార్కెట్‌లో కూడా ఎగుమతి చేయడం వలన మంచి ధర లభిస్తుందని తెలిపారు. ఫ్రూట్ కవర్స్ తీసిన తర్వాత పండు ఈగ ఆశిస్తుం దంటే కాయలు కోసే వరకు కవర్స్ ఉంచవచ్చుని అన్నారు. కొంత మంది రైతులు ఫ్రూట్ కవర్లు వాడి అధిక ఆదాయం పొందారని, ఫ్రూట్ కవర్స్ తీసే టప్పుడు జాగ్రత్తగా తీస్తే తరువాత సీజన్ లో కూడా వాడుకొనవచ్చునని రైతులకు సూచించారు.

సమస్యాత్మక గ్రామాల్లో పోలీసుల కవాతు



ఎస్ఐ ఆధ్వర్యంలో కవాతు నిర్వహిస్తున్న కేంద్ర బలగాలు

ప్రజాశక్తి-పుల్లంపేట

రానున్న ఎన్నికల్లో గ్రామాల్లో ఎవరైనా అల్లర్లు సృష్టిస్తే కఠిన చర్యలు తప్పవని స్థానిక ఎస్ఐ రఘురాం హెచ్చరించారు. ఎస్పి కృష్ణారావు, డిఎస్‌పి వివిఎన్‌కె చైతన్య ఆదేశాల మేరకు మండల పరిధిలోని కొత్తపేట, యువి అగ్రహారం తదితర గ్రామాలలో గురువారం ఎస్ఐ కేంద్ర బలగాలు, స్థానిక పోలీస్ సిబ్బందితో కలిసి కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో గ్రామాల్లో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, ప్రజలందరూ తమ ఓటు హక్కును స్వచ్ఛందంగా వినియోగించుకోవాలని ఎస్ఐ తెలిపారు. రానున్న ఎన్నికల్లో గ్రామాల్లో ప్రశాంత వాతావరణంలో సార్వత్రిక ఎన్నికలు నిర్వహించడమే లక్ష్యంగా గ్రామ ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని అన్నారు. గ్రామాల్లో ఎవరైనా అవాంఛనీయ సంఘటనలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆధారాలు లేని నగదు తరలించిన, నిషేధిత సరుకులు తరలించిన పట్టుకొని నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రతి ఒక్కరూ ఎన్నికల నిబంధనలు పాటించాలని పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో ప్రజలు ఎవరూ కూడా ఎలాంటి ప్రలోభాలకు గురికాకుండా స్వేచ్ఛాయుత వాతావరణంలో తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. ఓటర్లందరికి తాము రక్షణగా ఉన్నామని ధైర్యం ఇచ్చేందుకే ఈ కవాతు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం పాత నేరస్తులకు కౌన్సిలింగ్ నిర్వహించారు. ఎలాంటి చట్ట విరుద్ధమైన కార్యకలాపాలైన తమ దృష్టికి వచ్చినట్లయితే వెంటనే పోలీసులు సమాచారం ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో ఎఎస్ఐ పిచ్చయ్య, సుబ్బరాయుడు, హెడ్ కానిస్టేబుల్ నరసింహులు, అమర, మనోజ్, ఆర్‌కె శ్రీహరి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి సిద్ధం సభ విఫలం : 'వరద'

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్)



మాట్లాడుతున్న ఎన్.వరదరాజులరెడ్డి

ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రొద్దుటూరులో బుధవారం సాయంత్రం చేపట్టిన మేమంతా సిద్ధం బహిరంగసభ విఫలమైందని, స్వచ్ఛందంగా ప్రజలు రాలేదని వేరే జిల్లాల నుండి కూడా ప్రజలను పిలిపించుకున్నారని ఎమ్మెల్యే అభ్యర్థి నంద్యాల వరదరాజులరెడ్డి తెలిపారు. గురువారం నెహ్రూ రోడ్డులోని తన కార్యాలయంలో విలేకరులతో ఆయన మాట్లాడుతూ సిఎం జగన్మోహన్‌రెడ్డి సొంత జిల్లాలోని సభలు ఇంత పేలవంగా ఉంటే రాష్ట్రంలో పరిస్థితి ఏమిటని విమర్శించారు. ఎన్నికల తర్వాత వైసిపి కనుమరుగవుతుందని తెలిపారు. కూటమి గురించి మాట్లాడుతున్న జగన్ గత ఐదు సంవత్సరాలు కేంద్ర పెద్దల చుట్టూ ప్రదక్షిణలు చేయలేదా అన్నారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం ఏ రోజు ఢిల్లీకి వెళ్లలేదని, కేవలం కేసులు, సొంత పనుల కోసమే వెళ్లారన్నారు. 2019 ఎన్నికల తర్వాత అధికారం చేపట్టిన ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి రాష్ట్రాన్ని దోచుకుని అప్పులపాల్జేశారన్నారు. రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమం కోసమే ఈ కూటమి ఏర్పడిందని తెలిపారు. ప్రొద్దుటూరు సభలో వివేకానందరెడ్డి హత్య గురించి మాట్లాడుతూ బాబాయిని చంపినవాళ్లను పక్కనపెట్టుకొని చంద్రబాబు, వివేకానందరెడ్డి కూతురు, అల్లుడి మీద మాట్లాడడం సిగ్గుచేటున్నారు. వివేకా హత్య కేసులో నిందితులను ఇప్పటికే సీబీఐ అరెస్టు చేసిందని, వివేకా హత్య కేసులో దోషులను వెంటపెట్టుకుని తిరిగేది జగన్మోహన్‌రెడ్డినే అన్నారు. 2024 ఎన్నికల్లో టిడిపి అధికారం చేపట్టబోతుందన్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆసం రఘురామిరెడ్డి, నాయకులు ఘంటసాల వెంకటేశ్వర్లు, చౌటపల్లె లక్ష్మిరెడ్డి, జనసేన నాయకులు సుంకర మురళి పాల్గొన్నారు.

ప్రజాగళం విజయవంతం : షాజహాన్‌బాషా

ప్రజాశక్తి-మదనపల్లి



మాట్లాడుతున్న షాజహాన్‌బాషా

మదనపల్లెలో ప్రజా గళం బహిరంగ సభను టిడిపి నాయకులు, కార్యకర్తలకు విజయవంతం చేశారని మదనపల్లి అసెంబ్లీ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి షాజహాన్‌బాషా పేర్కొన్నారు.గురువారం ఆయన స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముందుగా నియోజకవర్గం నలుమూలల నుంచి రామసముద్రం , నిమ్మనపల్లి, మదనపల్లి రూరల్, మదనపల్లి టౌన్ నుంచి పెద్ద ఎత్తున ప్రజలు స్వచ్ఛందంగా విచ్చేసి మద్దతు తెలపడం హర్షణీయమన్నారు. కొందరు స్వార్థపరులు సభను అడ్డుకోవాలని చూసినప్పటికీ ప్రజల అభిమానం ముందర వారి ఆటలు సాగలేదన్నారు. రాష్ట్ర అభివృద్ధి కోసం ఎన్‌డిఎ ప్రభుత్వంలో భాగస్వాములు కావాలని నిర్ణయించుకోవడం జరిగిందని చంద్రబాబు స్పష్టతను ఇచ్చారని అన్నారు. రాష్ట్రంలో ముస్లిం మైనార్టీలకు హక్కులు భంగం వాటిల్లకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షులు శ్రీరామ చంద్రబాబు మాట్లాడుతూ మదనపల్లిలో షాజహాన్‌బాషాను అభ్యర్థిగా ప్రకటించినప్పుడే విజయం ఖరారు అయిపోయిందన్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు మాజీ టౌన్ బ్యాంక్ చైర్మన్ నాదెండ్ల విద్యాసాగర్, మాజీ టౌన్ బ్యాంక్ డైరెక్టర్ నాదెండ్ల శివన్న, ఎస్.ఎ.మస్తాన్ పఠాన్, ఖాదర్ ఖాన్ పాల్గొన్నారు.

రేపు కొమ్మలూరులో తిరుణాల

ప్రజాశక్తి - ఖాజీపేట

మండలం పరిధిలోని కొమ్మలూరు గ్రామంలో శనివారం రామలింగ చౌడేశ్వరి అమ్మ వారి తిరుణాలను ఘనంగా నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ ప్రతినిధులు తెలిపారు. ఈ సందర్భంగా రాత్రి అమ్మవారి ఊరేగింపు కార్యక్రమంతోపాటు అన్నప్రసాద వినియోగం ఉంటుందన్నారు. శ్రీఅక్షయ సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి యాజమాన్యం ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయనున్నట్లు ఆ ఆస్పత్రి సిబ్బంది తెలిపారు.

వృద్ధులను ఆదరించాలి

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు

నిరాదరణకు గురైన వృద్ధులను, పేదలను, నిస్సహాయులను ఆదరించాలని ప్రాణదాత సేవా సమితి చైర్మన్ సునీల్ పేర్కొ న్నారు. యనమల చెన్నారెడ్డి జ్ఞాపకార్థం ఆయన కుమారుడు డాక్టర్ చెన్నకేశవరెడ్డి, డాక్టర్ మల్లిక దంపతులు గురువారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సేవ ద్వారానే మంచి గుర్తింపు వస్తుందన్నారు. ప్రతి ఒక్కరూ సేవాదృక్పథాన్ని అలవరచుకోవాలని కోరారు. కార్యక్రమంలో నారాయణరెడ్డి, వేణు,న్యాయవాది సుమంత్ పాల్గొన్నారు.

వ్యక్తిగత శుభ్రతతో వ్యాధులు దూరం

ప్రజాశక్తి-ఖాజీపేట

ప్రతిరోజూ చేతులను శుభ్రంగా కడుక్కోవడం వల్ల వ్యాధికారక క్రిములు తొలగిపోయి సంపూర్ణ ఆరోగ్యంతో ఉండొచ్చు అని డేటాల్ బనేగా స్వస్థ్ ఇండియా స్టేట్ ప్రోగ్రాం మేనేజర్ కుమారి తెలిపారు. సార్డ్స్, గ్రామాలయ ఆధ్వర్యంలో ఖాజీపేట కేజిబివిలో గురువారం 'డేటాల్ స్కూల్ హైజీన్ ఎడ్యుకేషన్' లో భాగంగా వ్యక్తిగత పరిశుభ్రత మీద అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ముఖ్యఅతిథిగా కుమారి మాట్లాడుతూ తినడానికి ముందు, బాత్‌రూమ్‌కు వెళ్లి వచ్చిన తర్వాత చేతులు శుభ్రం చేసుకోవడం ఎంతో మంచిదన్నారు. ఇలాంటివి చిన్న వయసు నుండే అల వాటు చేయాలన్నారు. చేతుల పరిశుభ్రత లేకపోవడం వల్ల ప్రతి సంవత్సరం అతిసార, శ్వాస కోశ సంబంధ వ్యాధులతో పిల్లలు అధిక సంఖ్యలో మరణిస్తున్నారని తెలిపారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో డిబిఎస్ఐ జిల్లా ప్రోగ్రాం మేనేజర్ విష్ణువర్ధన్, కెజిబివి ప్రిన్సిపల్ భార్గవి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

'సీమ'కు జగన్ చేసిందేమీలేదు


ప్రజాశక్తి-ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్)

రాయలసీమకు సిఎం జగన్ ప్రభుత్వం చేసిందేమీలేదని రాయలసీమ పరిరక్షణ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ములపాకు ప్రతాప్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. అప్పటి ప్రతిపక్ష నేతగా జగన్ 2019 ఎన్నికల సమావేశం సందర్భంగా పుట్టపర్తి సర్కిల్లో ప్రొద్దు టూరును జిల్లా చేస్తామని ప్రకటిం చారని, పాల ఫ్యాక్టరీని, మెడికల్ కాలేజీని నిర్మిస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. బుధవారం ప్రొద్దు టూరుకు వచ్చినా వాటి ప్రస్తావన లేకపోవడం దారుణమన్నారు. రాజోలు రిజర్వాయర్, ఉక్కు ఫ్యాక్టరీ ప్రస్తావన లేదన్నారు. కేవలం రాజకీయం కోసం వచ్చినట్లు మాటాడారని ప్రతాప్‌రెడ్డి తెలిపారు. రాయలసీమ వ్యాప్తంగా బస్సు యాత్ర చేస్తున్న జగన్ రెడ్డి రాయలసీమకు సంబంధించిన ప్రాజెక్టులు, ఫ్యాక్టరీల గురించి పూసే లేదన్నారు. అభ్యర్థులను గెలిపించండని చెప్పడమే తప్ప రాయలసీమ అభివృద్ధి కార్యక్రమాలకు ఎలాంటి హామీలు ఇవ్వడం లేదన్నారు.

యువతకు న్యాయం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం

ప్రజాశక్తి-కడప

ప్రధాని నరేంద్ర మోడీ నిరుద్యోగులకు కుచ్చుటోపి పెట్టారని డిసిసి అధ్యక్షులు గుండ్లకుంట శ్రీరాములు అన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ యువతకు న్యాయం జరగాలంటే అది కేవలం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమన్నారు. త్వరలో జరగబోవు ఎన్నికల్లో నిరుద్యోగ యువత, ప్రజలు అందరూ కాంగ్రెస్ పార్టీని ఆదరించి తమ అమూల్యమైన ఓట్లను వేసి గెలిపించి రాహుల్ గాంధీని ప్రధానమంత్రిని చేయాల పిలుపునిచ్చారు. పదేళ్లుగా మోడీ 20 కోట్ల ఉద్యోగాలు ఇస్తానని హామీ ఇచ్చి వాటిని ఇవ్వకపోగా యువత నుండి 12 కోట్ల ఉద్యోగాలు లాగేసుకున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ హామీ మేరకు కేంద్ర ప్రభుత్వం పోస్టులలో 30 లక్షల ఖాళీ పోస్టులను భర్తీ చేస్తుందన్నారు. డిగ్రీ, డిప్లొమా వారికి అప్రెంటిస్ హక్కు కల్పిస్తూ సంవత్సరానికి రూ.లక్ష స్టైఫండ్‌గా ఇస్తుందన్నారు. విజ్ఞులు, యువత, మహిళలందరూ 2024 జరుగు సార్వత్రిక ఎన్నికల్లో హస్తం గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో ఇండియా కూటమిని గెలిపించాలనిమ కోరారు. రాహుల్ గాంధీని ప్రధాని చేయడం వల్ల దేశంలో ఉన్న అన్ని సమస్యలతో పాటు నిరుద్యోగ సమస్యను పరిష్కరించి దేశాన్ని అభివృద్ధి పదంలో తీసుకెళ్తుందని పేర్కొన్నారు. వచ్చే ఎన్నికల్లో యువత కాంగ్రెస్ పార్టీకి అండగా ఉండి భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవాలని సూచించారు.



విద్యార్థినికి బహుమతి అందిస్తున్న ప్రిన్సిపల్ సోమశేఖర్

విద్యార్థులకు బహుమతులు ప్రదానం

ప్రజాశక్తి-కలికిరి

అంతర్జాతీయ రంగోత్సవ కార్యక్రమంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు గురువారం కళాశాల ప్రిన్సిపల్ సోమశేఖర్ ఆధ్వర్యంలో బహుమతులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఫిబ్రవరి 11న అంతర్జాతీయ రంగోత్సవ దినోత్సవం సందర్భంగా విద్యార్థినులకు రంగోత్సవ సెలెబ్రేషన్స్ ఆర్గనైజేషన్ అంతర్జాతీయ స్థాయిల్లో నిర్వహించిన ఆర్ట్ కాంపిటీషన్‌లో కార్టూన్ మేకింగ్ విభాగానికి సంబంధించి బహుమతులు సాధించారని చెప్పారు. 14 మంది విద్యార్థులు అంతర్జాతీయ స్థాయిలో అవార్డులు సాధించడం పట్ల ఆర్ట్ టీచర్ ఖాజాబి, ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది అభినందించారు.

టిడిపిలో 50 కుటుంబాలు చేరిక

ప్రజాశక్తి - మైదుకూరు

మండల పరిధిలోని ఎన్.ఎర్రబల్లె పంచాయితీ సుంకలగారిపల్లె గ్రామానికి చెందిన 50 కుటుంబాలు గురువారం టిడిపిలో చేరాయి. వీరికి నియోజకవర్గ టిడిపి అభ్యర్థి పుట్టా సుధాకర్ యాదవ్ పార్టీ కండువా వేసి పార్టీలోకి ఆహ్వా నించారు. ఈ సందర్భంగా పుట్టా మాట్లాడుతూ పార్టీపై అభిమానం ఉంచుకొని తెలుగుదేశం పార్టీలోకి రావడం సంతోషమన్నారు. ప్రతి ఒక్కరూ కష్టపడి టిడిపి గెలుపు కోసం కృషి చేయాలన్నారు. అంబటి వెంకటశివారెడ్డి, అంబటి శివశంకర్‌రెడ్డి, శంకర్‌రెడ్డి, లక్ష్మీరెడ్డి, జయరామిరెడ్డి, పాలెంరెడ్డి చిన్నపరెడ్డి, పాలెంరెడ్డి నాగేందర్ రెడ్డి, గంగాధర్ రెడ్డి, ప్రసాద్ రెడ్డి ఇతరులు పార్టీలో చేరిన వారిలో ఉన్నారు.

30న టిడిపిలోకి మాజీ జడ్‌పిటిసి గోవింద్‌రెడ్డి

ఖాజీపేట : ఖాజీపేట మాజీ జడ్‌పిటిసి ఇరగంరెడ్డి గోవింద్‌రెడ్డి ఈనెల 30న టిడిపిలో చేరనున్నట్లు ఆ పార్టీ శ్రేణులు తెలిపారు. మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు ఈనెల 30న మైదుకూరులో నిర్వహించనున్న బహిరంగ సభలో చేరుతారని తెలిపారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు బహిరంగ సభకు తరలి రావాలని పిలుపునిచ్చారు.

సిఎం, ఎంపీ దళితులకు క్షమాపణ చెప్పాలి

ప్రజాశక్తి - వేంపల్లె

మేమంతా సిద్ధం బస్సు యాత్రలో దళిత మహిళ అయిన ఎంపిపి లక్ష్మి గాయత్రిని బస్సు పైకి పిలవక పోవడం దారుణమని, ఇందుకు సిఎం జగన్‌మోహన్‌రెడ్డి, ఎంపీ అవినాష్‌రెడ్డి బేషరతుగా క్షమాపణ చెప్పాలని టిడిపి మండల కన్వీనర్ రామమునిరెడ్డి, టిడిపి నేత ఎస్వీ జయరామిరెడ్డి డిమాండ్ చేశారు. స్థానిక టిడిపి కార్యాలయంలో బిజెపి, జనసేన నాయకులతో కలిసి వారు విలేకరులతో మాట్లాడుతూ బస్సు యాత్ర సమయంలో దళిత మహిళ ఎంపిపిని పైకి పిలవకుండా అందరూ రెడ్లు మాత్రమే పైకెక్కడం శోచనీయమన్నారు. విలేకరుల సమావేశంలో టిడిపి నాయకులు నిమ్మకాయల మహమ్మద్ దర్బార్, మహ్మద్ ఇనాయితుల్లా, రామాంజనేయరెడ్డి, రామగంగిరెడ్డి, సుధాకర్ రెడ్డి, వీరబద్ర, డక్కా రమేష్, వేమకుమార్, నాయక్, డివి సుబ్బారెడ్డి, బిజెపి నాయకులు బిజెపి సుష్మా, సుమన్, విజయలక్ష్మి, ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి శివకృష్ణ, యువమోర్చ జిల్లా కార్యదర్శి మునగాల చంద్ర, జనసేన నాయకులు వెంకట రామకృష్ణ పాల్గొన్నారు.

హుండీ ఆదాయం రూ.10 లక్షలు

చక్రాయపేట : గండి వీరాంజనేయ స్వామివారి హుండీల లెక్కింపులో 52 రోజులకుగాను రూ.9,89,197, అన్నదానం హుండీ ద్వారా రూ.11,619 ఆదాయం వచ్చిందని ఆలయ అసిస్టెంట్ కమిషనర్ అలవలపాటి ముకుందరెడ్డి తెలిపారు. కార్యక్రమంలో చైర్మెన్ కావలి క్రిష్ణతేజ, పాలక మండలి సభ్యులు, దేవాదాయ శాఖ సూపర్వైజర్ ప్రసాదరావు, ప్రధాన, ఉప ప్రధాన అర్చకులు కేసరి స్వామి, రాజా స్వామి, ఎపిజిబి మేనేజర్ అశోక్‌కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

బహుభాషా పండితుడు నారాయణాచార్యులు

- అసోసియేట్ డీన్ డాక్టర్ ఎం.ఎస్.బేగ్

ప్రజాశక్తి - పులివెందుల రూరల్

పట్టణంలోని ఆహార విజ్ఞాన శాస్త్ర, సాంకేతిక కళాశాలలో గురువారం పుట్టపర్తి నారాయణాచార్యుల జయంతిని నిర్వహించారు. కార్యక్రమంలో కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ ఎమ్.ఎస్.బేగ్, అధ్యాపకులు, విద్యార్థులు పుట్టపర్తి నారాయణాచార్యుల చిత్రపటానికి పుష్ప నివాళులు అర్పించారు. అనంతరం విద్యార్థులు పుట్టపర్తి నారాయణాచార్యుల జీవిత చరిత్ర గురించి క్లుప్తంగా మాట్లాడారు. కార్యక్రమంలో స్టూడెంట్ ఆక్టివిటీ అధికారి డాక్టర్ రాజేష్, అధ్యాపకులు డాక్టర్ నివేదిత, డాక్టర్ సాయి శ్రీనివాస్, డాక్టర్ రాజశేఖర్, ఎన్.వి.సుబ్బారెడ్డి, కళాశాల విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

అబద్ధాలతో మోసం చేసిన జగన్

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు

బుధవారం ప్రొద్దుటూరులో జరిగిన మేమంతా సిధం సభలో ముఖ్యమంత్రి జగన్ అబద్దాలతో ప్రజలను మోసం చేశారని కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జి నజీర్ విమర్శించారు. స్థానిక పార్టీ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మాజీ మంత్రి వివేకానందరెడ్డిని హత్య చేయించింది ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి అని ముఖ్యమంత్రి చెల్లెళ్లు షర్మిలమ్మ, సునీతమ్మ స్వయంగా రాష్ట్ర ప్రజలకు బహిరంగంగా చెబుతుంటే, ముఖ్యమంత్రి మోసపూరితంగా మాటా్లడారన్నారు. వివేకానందరెడ్డిని హత్య చేయించింది, హత్య చేసిన వారిని కాపాడుతోంది ముఖ్యమంత్రి అని పులివెందుల వాసులందరికీ తెలుసన్నారు. ఈ ఐదేళ్లపాటు కేంద్రంలోని బిజెపితో కలిసిమెలిసి తిరిగి అన్ని బిల్లులకు మద్దతు పలికి విభజన హామీలు ఏమీ సాధించకుండా ప్రజలను తప్పుదోవ పట్టిం చారన్నారు. కనీసం సొంత జిల్లా కడపలో స్టీల్‌ఫ్యాక్టరీ స్థాపించలేకపోయారని విమర్శించారు.

క్రైం కార్నర్

వ్యక్తి అదృశ్యంపై కేసు నమోదు

ప్రజాశక్తి-గాలివీడు



మహేశ్వర(ఫైల్ ఫొటో)

మండల పరిధిలోని చీమలచెరువు పంచాయతీ కొప్పులవాండ్లపల్లికి చెందిన చెర్లోపల్లి మహేశ్వర కనిపించ లేదని అతని భార్య జ్యోతి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ వెంకట్ ప్రసాద్ పేర్కొన్నారు. మల్లూరమ్మ జాతరకు వెళ్లి తిరిగి 26న రాత్రి 9గంటలకు రాయచోటి బస్టాండ్ నుంచి ఇంటికి ఫోన్ ద్వారా సమాచారం అందించాడని తర్వాత సెల్‌ఫోన్ స్విచ్‌ఆఫ్ అయిందని తెలిపారు. వీరికి ఇద్దరు కుమార్తెలు ఒక కుమారుడు ఉన్నాడని చెప్పారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసి విచారణ చేపడతామని చెప్పారు.

పట్టణంలో దారుణ హత్య

ప్రజాశక్తి-రాయచోటి టౌన్

స్థానిక పట్టణ పరిధిలోని ఇండియన్ బ్యాంక్ వెనుకవైపు వున్న ఫాతిమా మసీదులో బుధవారం దారుణ హత్య జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. మయాన ఇంతియాజ్ అలీఖాన్ (50) పై తన సమీప బంధువు సాబ్‌జాన్ కత్తితో దాడి చేశాడని చెప్పారు. నమాజు ప్రార్థనలలో వున్న ఇంతియాజ్‌ఖాన్ వీపుపై పలుమార్లు కత్తితో దాడిచేశాడు. అందరూ నమాజు ప్రార్థనలలో వుండగా అక్కడున్న చిన్నారులు అడ్డుకోనే ప్రయత్నం చేశారని అన్నారు. కత్తితో చిన్నారులను భయాందోళనకు గురి చేసి ఇంతియాజ్‌ను హత్య చేశాడని చెప్పారు. మృతుడిని పోస్ట్ మార్టం నిమిత్తం రాయచోటి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించినట్లు చెప్పారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి పూర్తి స్థాయిలో విచారణ చేపడ తామని తెలిపారు.